**UTF**

# ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

# A.P.UNITED TEACHERS' FEDERATION

Ph No: **27677242; **Fax No: **27650366; email:aputf2000@yahoo.com**

**President : I.VENKATESWARA RAO 9490300570** | **General Secretary : P.BABU REDDY 9490300650**

| Honry.President | Associate President | Associate President | Treasurer |
|---|---|---|---|
| N.NARASIMHUDU | K.VIJAYAGOWRI | N.VENKATESWARLU | K.SANJEEVA REDDY |
| 9948235614 | 8985383255 | 9177434213 | 9490300639 |


ప్రచురణార్థం **తేది.23.01.2016**

## స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వ పాఠశాలలా?
## ఖండించిన యుటియఫ్

స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వ పాఠశాలలు అప్పగిస్తామని విద్యాశాఖామంత్రి గంటా శ్రీనివాసరావు శనివారం (23.01.2016)న ప్రకటించడం ప్రజలకు విద్యనందించే కనీస బాధ్యత నుండి తప్పుకోవడమేనని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.వెంకటేశ్వర రావు, పి.బాబురెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. తమ ప్రభుత్వం మోడల్‌గా చూపెడుతున్న బ్రిటన్, అమెరికా దేశాల్లో సెకండరీ విద్య వరకు ప్రభుత్వమే ఉన్నత ప్రమాణాలతో, ఆధునిక సౌకర్యాలతో నడుపుతోందని గుర్తుచేశారు. గతంలో ప్రభుత్వాలు ప్రజలకు విద్యనందించడం తమ ప్రాథమిక బాధ్యతగా స్వీకరించాయన్నారు. నిరంతరం అభివృద్ధి గురించి మాట్లాడే ఈ ప్రభుత్వానికి పాఠశాలలను వదిలించుకోవడం తగదన్నారు. ఏ దేశ అభివృద్ధి అయినా ప్రజల చదువుమీదే ఆధారపడిన చరిత్ర గమనించాలన్నారు. ప్రాథమిక పాఠశాలలను సైతం మోడల్ స్కూళ్ళ పేరుతో అభివృద్ధి చేస్తాం అని ఒకవైపు చెబుతూ ఇప్పుడిలా మాట్లాడడం కార్పొరేట్ శక్తులను ప్రోత్సహించడమేనన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అక్కౌంట్స్‌లో ఉన్న మెయింటనెన్స్ గ్రాంటు కూడ వెనక్కి తీసుకుని ఇప్పుడు నిర్వహణ సరిగా లేదనడం సరైందికాదన్నారు. పాఠశాల విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వ విద్యను కాపాడుకొనేందుకు ప్రజలతో కలిసి ఉద్యమిస్తామన్నారు.

**(ఐ.వెంకటేశ్వరరావు)**
అధ్యక్షులు

**(పి.బాబురెడ్డి)**
ప్రధాన కార్యదర్శి